Regd. No. H/NL 18 | ఏడ్నివల 40 పైసలు | శుక్రవారం 17-1-75

కౌసా +
కౌసామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కఫ్ఫ ఫ్రీగా తెగిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియాకు చాలామందిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి.లి. రూ. 6.00
ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి - నెల్లూరు


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 3


అన్నిరకములైన ఫ్యాన్సీవస్తువులకు
సందర్శించండి
ఉమామందిర్
ఫ్యాన్సీస్
ట్రంకురోడ్డు
నెల్లూరు

# తిమ్మారెడ్డి ఏకాకి కావలసిందే!

(మా హైదరాబాదు విలేఖరి)

ఏనాడయినా జరుగుతుందనుకున్నది తీరా జరిగితే ఎవరికీ ఆశ్చర్యం వుండదు. జరగకపోతేనే ఆశ్చర్యం.

ప్రధాని ఇందిరాగాంధి గతవారం రాజధానికి వచ్చిన సందర్భంలో గవర్నరు ఖండూభాయ్‌దేశాయ్ పదవీ బాధ్యతల



రాజకీయ భవిష్యత్తు?

నుండి విరమించడానికి అంగీకరించారు అనే వార్త ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. అనారోగ్య కారణాలవల్ల ఎన్నాళ్ళనుండో గవర్నరు దేశాయి విశ్రాంతి కోరుతున్నా, కాకలుతీరిన స్వాతంత్ర్య యోధుడుగా ఓపికున్నంతవరకు కర్తవ్యనిర్వహణ చేస్తూనే వచ్చారు. జన్మభూమిపట్ల ఆయనకు గల మమకారం మెండు కనుకనే శేషజీవితాన్ని గుజరాత్ ప్రజా సేవలోనే, ప్రజా సాన్నిధ్యంలోనే గడపాలనుకున్నారు.

ఆయన కార్మికనాయకుడుగా, జాతీయ కార్మికోద్యమ పితగా భారతజాతికి ప్రియతముడు; తెలుగువారికి ప్రాతః స్మరణీయుడుకూడా! రాష్ట్రంలో ప్రాంతీయాభిమాన ఉద్యమాలు ఉధృతమైనప్పుడు బాధ్యతలను నిర్వహించడం దుష్కరమైనా, ఆయన మేరునగ సదృశమైన దృఢదీక్షతో తెలుగువారి సమైక్యతా పరిరక్షణకు దోహదం చేశారు. తెలుగువారు ఆయనకు ఏనాడూ కృతజ్ఞులై ఉండాలి. ఈ నెలాఖరుకు ఆయన పదవీ విరమణ చేస్తారు. అది తెలుగు ప్రజలకు బాధాకరమైనా దేశ సేవలో పండారిన ఖండూభాయ్ దేశాయ్‌కి సుఖమయమైన విశ్రాంతి లభ్యం కావాలని మనం కోరుకోవాలి. ఆరోగ్యం బాగుంటే దేశమాత పిలుపుకు సమాధానంగా కార్యరంగంలో ఆయన ఎన్నడూ సిద్ధమేకదా!

ఆదేవిధంగా 13 గ్గురు ప్రతిపక్ష శాసన సభ్యులను కాంగ్రెసు పార్టీలో చేర్చుకోవడంకూడా అనుకున్నదే. ఇదివరకు తొమ్మిదిమందిని చేర్చుకున్నారు. పార్టీబలం పెరుగుతున్నదిగాని లక్ష్యశుద్ధి పలచబడుతున్నది— అని రాజకీయవర్గాల వ్యాఖ్యానం. అధికారపక్షంలో వుండాలనే ఉబలాటమేగాని పార్టీలోవున్నవారికి కాంగ్రెసు కార్యక్రమాలపట్ల విశ్వాసం ఉన్నదా అనే సందేహం కలగడం సహజం. లేకపోతే రావాలనుకున్నవారినందర్నీ పార్టీలో చేర్చుకోవడం నిష్ప్రయోజనం.

కాంగ్రెసుపార్టీలో సభ్యత్వానికి దరఖాస్తులు పెట్టిన పెద్దలు ఇంకా కొందరు— శ్రీనివాసులురెడ్డి, రంగదాసు, పరశురామనాయుడు మొదలయినవారు — ఉన్నారు. కొందరు నిరాశాపరులవుతున్నారుకూడా. గత అసెంబ్లీ సమావేశాలలో రంగదాసు పరిపాలనా విధానంపై తీవ్రంగా విమర్శన చేస్తుంటే, ఆయన కాంగ్రెసులో చేరితే ఈ విమర్శలకు తానే సమాధానం చెప్పుకోవల్సి వుంటుంది కనుక, కాస్త జాగ్రతగా విమర్శించాలని శ్రీమతి అనసూయమ్మ హెచ్చరించింది. జవాబుగా ఉద్రేకంతో కాంగ్రెసులో చేరడానికి తాము ఉబలాటపడడంలేదనీ, ఈనాటి కాంగ్రెసువారు చాలామంది పుట్టక పూర్వమే తాము కాంగ్రెసువారమని రంగదాసు అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థిని ఎదిరించడానికి వీరందరివీ స్వంతకారణాలే, స్వార్థపరత్వమే, ఒకసిద్ధాంతం వున్నవారుకాదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారిపై

—తరువాత 7 వ పేజీలో



పదవీ విరమణ చేస్తున్న గవర్నర్ దేశాయ్


ఒకవార్త! శుభవార్త!

సూపర్ శుభవార్త!!

1976 లో పినాకినిపై సోమశిల ఆనకట్ట లేస్తుంది!

1981 లో మూడో ప్రపంచయుద్ధం వస్తుంది!

1992 లో మహాప్రళయం సంభవిస్తుంది!

రేపే మంత్రివర్గం మారిపోతుంది!

ఎల్లుండే క్నాప్ "పోల్" జరుగుతుంది!

ఇవన్నీ అనుమానాలు లేదా అర్థంలేని విషయాలు-

ఈ ఏడాదిలో

మీ అబ్బాయికి ఉద్యోగం వస్తుంది!

మీకు డబుల్ ప్రమోషన్ వస్తుంది!

మీ అమ్మాయికి రాజాలాంటి సంబంధం వస్తుంది!

మొన్న మీరు అంకణం అరవైకి కొన్నస్థలం రేపు అక్షరాలా ఆరువందలధర వస్తుంది

ఇవన్నీ దురాశలు, పోనీ అత్యాశలు-

కానీ ఒకటి నిజం, మీరు ఇంతకాలంగా ఎదురు చూస్తున్న అచ్చమైన నిజం,

సూపర్ నిజం

పినాకిని సూపర్ మార్కెట్

26-1-75 తేదీన ప్రారంభమవుతున్నది—

వివరాలకు: ఫోను: 1234, ట్రంకురోడ్డు - నెల్లూరు.

# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### శుభవార్త

మన ఆర్.డి.ఆర్. స్వీకరుగా వరింప బడతారని వార్త. ఇది మనకు నిజంగా శుభవార్త!

దశరథరామరెడ్డిగారికి తగిన పదవి అది; ఆయన గంభీరంగా నిర్వహించగల, రాణించగల పదవి. బహుశా 28 తేది మనమందరం అభినందన సందేశాలు పంపవలసి రావచ్చు.

నెల్లూరు మంత్రిత్వాలను, ముఖ్యమంత్రిత్వాన్ని, కేంద్రమంత్రిత్వాన్ని, గవర్నరు పదవిని అనుభవించింది; స్వీకరు పదవొక్కటే కొరత. ఆర్.డి.ఆర్. ద్వారా ఆ కొరతకూడా తీరేట్టుంది. సంతోషం!

### మంత్రులు

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డిగారి నెల్లూరు కార్యక్రమం రద్దయింది.

. . .

ఈ వారంలో మళ్ళీ నల్గురు మంత్రులు కోటసముతిని ముట్టడిస్తున్నారు. పంచాయితీ రాజ్ మంత్రి లక్ష్మణదాస్ 18 తేది: పశు గణాభివృద్ధి మంత్రి ఎస్. వెంకటరామరెడ్డి 20 తేది; టూరిజం మంత్రి దేవానందరావు, మత్స్యశాఖామంత్రి మునుస్వామి 24, 25 తేదులలో ఆ సమితిలోని అనేకానేక కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారు. అందరు మంత్రుల అన్ని సభలకు ఎం. ఎల్. ఎ. శ్రీనివాసులురెడ్డిగారి అధ్యక్షత.

లక్ష్మణదాసు, వెంకటరామరెడ్డిగారలు నెల్లూరుకుకూడా తగిలేట్టున్నారు.

### చార్జి ఇవ్వలేదు!

కలెక్టరు శ్రీ ప్రసాదరావుగారు శుక్రవారం మధ్యాహ్నం వరకు చార్జి ఇవ్వలేదు. మొన్న సి. టి. సి. సంతకాలు జరిగాయట; కాగితంమాత్రం టేబులో పెట్టుకున్నారట. 15 తేది సి.టి.సి.ల్లో సంతకం చేసి, 17 తేది కూడా కలెక్టరుగా ఎట్లా వ్యవహరిస్తారో ఆశ్చర్యం! విడ్డూరంగా వుంది వ్యవహారం.

పాపం! ఆయనకు పోయే వుద్దేశ్యం వున్నట్లు లేదు. ఎవర్ని తిట్టినా, ఎన్ని తిట్టినా, ఎవరెన్ని హామీలిచ్చినా, కదలక పోకతప్పదు. అంతమాత్రానికి వెలితి పడటమెందుకు? ఒకవేళ బ్రహ్మదేవుడప్పడి ఎదలి రద్దుచేయించినా, కలెక్టరుగా నెల్లూరులో ప్రతిష్ఠతో పనిచేయడం ప్రసాదరావుగారికి సాధ్యంకాదని మా అభిప్రాయం. చేసైనా ఈ నిజాన్ని చెప్పక తప్పడంలేదు!

### జి. ప. సమావేశం

25 తేది జి. ప. బడ్జెట్ సమావేశం. ఈసారీ ఒట్టడవుజా జరుగుతుందా?

### గ్రామోద్యోగుల సమ్మె

7 తేది నుండి జరుగుతున్నా, గ్రామోద్యోగుల(సమ్మె ఇంకా వేడెక్కినట్టులేదు. ఉప్పదప్పగా, వున్నరోటు తెలియకుండా వుంది. గ్రామోద్యోగులలో ఎప్పుడూ ఒక లోటు కనుపిస్తుంది. అగ్రిమెంట్ చేసుకొని, సమ్మె ప్రారంభించరు; సమ్మెప్రారంభించి, సమీకరణకు ప్రయత్నిస్తారు. అందువల్లనే సాధారణంగా పూర్తిగావిజయవంతంకాదు! ఈసారి అట్లా వుండకపోవచ్చు; వుత్సాహవంతులైన కార్యకర్తలున్నారుకాబట్టి!

జిల్లాలో మునసబులు, కరణాలు, నౌకర్లు-మొత్తం 3458 వున్నారు. ఇందులో 1601 మంది సమ్మెలో పాల్గొంటున్నట్లు అధికార వార్త. వెంకటగిరితాలూకా గ్రామోద్యోగులు ఇంకా సమ్మెలో దిగలేదని; కావలి, ఆత్మకూరు తాలూకాలలో కొద్ది మంది పాల్గొంటున్నారని వార్త. ఎట్లయినా ఇప్పటికి సగంమంది సమ్మెలో వున్నారు. అయినా ప్రభుత్వం కదలలేదే! నిరాహార దీక్షలు వగైరా చర్యలకుకూడా దిగాలని గ్రామోద్యోగుల ఆలోచన.

### బాగాయం కలరా— 12 మంది చావు

రాపూరు తాలూకా బాగాయం అరుంధతీయపాలెంలో కలరా వ్యాపించి 12 మంది మరణించినట్లు తెలుస్తున్నది. జిల్లా ఆరోగ్య శాఖమాత్రం చావులు పదే నంటున్నది. ఇనాక్యులేషన్లు, పారిశుధ్య కార్యక్రమాలు చావుల తర్వాత ముమ్మరంగానే జరిగి నట్లున్నాయి.

నెల్లూరుతాలూకా కోడూరుకు చెందిన ఇద్దరు కలరారోగులు నెల్లూరు ఆస్పత్రిలో కోలుకొంటున్నారు.

### బావి దరి కూలి 5 గురి మరణం

ఉదయగిరి తాలూకా మర్రిపాడులో బావిత్రవ్వుతూ, దరి కూలిపడి ఐదుమంది కార్మికులు మరణించారు. నలుగురు అక్కడికక్కడే మరణించగా, ఒకరు ఆత్మకూరు ఆస్పత్రిలో మరణించారట. ఇంకొకరు కోలుకొంటున్నాడట. ఈ దుస్సంఘటన 9 తేది జరిగింది.

### భలే, పోలిస్!

డిసెంబరు 10 తేది జరిగిన దవటపాళెం టీచరు శ్రీమతి దువ్వూరు మేరీబాయ్ మాన భంగానికి సంబంధించి, పరారీలో వుండిన కనుపూరువాసి మేడికొండ రమణయ్యను ఎట్టకేలకు వెంకటాచలం పోలిస్ అరెస్టు చేసింది. ఛీఛీ అన్న పోలిసునే భలేభలే అనవలసివస్తున్నది.

### అసభ్యం!

చిన్నకాని, పెద్దకాని ఒక బస్ ఆపరేటర్ను, ఇంకొకబస్ ఆపరేటరు ఆర్. టి. ఓ. వగైరా అధికార్లముందు తిట్టడం, దురుసుగా వ్యవహరించడం అసభ్యంకాదా? అందులో తిట్టిన ఆ ఆపరేటరు నిరక్షరాస్యుడు కాడు, అనాగరికుడుకాడు; విద్యావంతుడు, నాగరికుడు. అటువంటి యువకుడు కనీస సభ్యతనుకూడా పాటించలేదంటే విచారం కలుగుతుంది. పేర్లెందుకు— అటువంటి లోటుపాట్లను, తొందరపాట్లను సవరించుకోవడం బాగుంటుంది!

### అధికారవర్గం

హుజూర్ సిరస్తదారుగా గూడూరు తాసిల్దారు శ్రీ రామమూర్తి నియమింపబడినారు. మంచి అధికారి.

### సైన్సుబస్సు వస్తూంది!

సైన్సు శిక్షణకుపుంత, విద్యార్థులకు అపూర్వావకాశం—సి. ఎస్. ఐ. ఆర్. వారి 'మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్' అనే సైన్సు బస్సు 21 తేది నుండి 25 దాకా వి.ఆర్. కాలేజి మైదానంలో విడిదిచెయ్యబోతూంది. వన సాదాబస్సులు మూడింటను వరుసగా పేర్చినంత పొడవుండే ఈ సైన్సుబస్సులో 24 శాస్త్రీయాంశాలు ప్రదర్శింపబడతాయి. అతిక్లిష్టమైన విషయాలను సులభగ్రాహ్యం చేసే అద్భుతమైన ప్రదర్శన ఇది. జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున చేర్మన్ శ్రీ ఎస్. హరిశ్చంద్రారెడ్డి నెలాగాలాబుగా జాబులమీద జాబులు వ్రాస్తే, ఇప్పటికి కనికరించారు సి. ఎస్. ఐ. ఆర్. వారు. చదువుకున్న ప్రతివ్యక్తి 'మిస్' కాకూడని బస్సు. నెల్లూరికివస్తూ ఒకరోజు గూడూర్లో కూడా మకాం చేస్తుందట.

### కావలి విద్యాసదస్సు

కావలి విశ్వోదయావరణంలో 18, 19 తేదుల్లో న.జి. విద్యాసదస్సు జరగుతుంది. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్, డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ తదితరులు వస్తున్నారు. మంచి చదువుల పండుగ.

### స్టేట్ బ్యాంకు బహుమతులు

స్టేట్‌బ్యాంకు టౌన్ బ్రాంచికి అదృష్టరేఖ బలంగానే వున్నట్లుంది. ఆ మధ్య బి. ఎన్. రెడ్డిగారు పంచిపెట్టిన గిఫ్టు చెక్కుల వగైరాల్లో వద్నాలుగింటికి బహుమతులు లభించాయట. కూకటి కోదండరామరెడ్డి, డాక్టర్ జాకబ్, మందలపు కోటయ్య తదితరులు బహుమతులు పొందారు. ఒకాయన రు 11 ల గిఫ్టు చెక్కుకు రు 600 బహుమతి కొట్టేశాడట. టౌన్ బ్రాంచి లక్కీ బ్రాంచి అనిపించుకుంటూంది!

—తరువాయి 5 పేజీలో


## నేడే చూడండి!



కౌముదీ పిక్చర్స్

# రామయ తండ్రి

ఈస్ట్మన్ కలర్

నిర్మాత: యం. యస్. రెడ్డి. • దర్శకత్వం: బి. వి. ప్రసాద్

పంపిణీ: విజయా పిక్చర్స్ · శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ · సుధా చిత్ర

VIJAYA




## ఉత్తరక్రియలు

మా అన్నగారు

**శ్రీ పెరమారెడ్డి వెంకటకృష్ణారెడ్డిగారు**

13—1—75 తేది రామనపాళెములో

దివంగతులైనారు.

**వారి ఉత్తరక్రియలు**


25—1—75 శనివారం శిలాప్రతిష్ఠ

26—1—75 ఆదివారం పందిరి

27—1—75 సోమవారం ఎత్తురేవు

రామనపాళెంలో నాగారెడ్డి వెంకటరమణారెడ్డిగారింట జరుగును.

—పెరమారెడ్డి శ్రీనివాసులురెడ్డి




ఫీల్డుమార్షల్ డీసెల్ ఆయిల్ ఇంజన్ - రాజకోట (I. S. I. మార్కు)

నమ్మతగిన, ఆధారపడతగిన, అత్యుత్తమమైన


## మా మోటార్లు, స్టార్టర్లు ఇంజన్లు, పంపుసెట్లనే వాడండి!

* * * * *


# M/s. సుందరరాజులు & కో

సేల్సు డిపో:
గాంధీనగర్,
నెల్లూరు-1.
(ఫోన్: 477)


అడ్మినిస్ట్రేటివ్ & పర్చేస్ ఆఫీసు,
35, మూకర్ నల్లముత్తువీధి,
జార్జిటవున్,
మద్రాసు-600001.
(ఫోన్: 20825 పిపి.)




కిల్ బర్న్ - స్టార్టరు




జ్యోతి - మోనో బ్లాక్





D.P.F. బెల్టుపంపు



సుబ్బయ్య - బెల్టుపంపు



సుబ్బయ్య - కపుల్డు పంపు సెట్టు




సుబ్బయ్య - మోనో బ్లాక

| | | |
|---|---|---|
| 3 H.P. | — | 3×3 పంపు |
| 5 H.P. | — | 4×4 పంపు |
| 7.5 H.P. | — | 5×5 పంపు |
| 10 H.P. | — | 6×5 / 6×6 పంపు |

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.